తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
09 ఫిబ్రవరి 2026
పేజీలు : 12
Follow :

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

## సదాశివపేటలో రోడ్ షోలో మాజీ మంత్రి హరీష్ రావు



సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి) మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సదాశివపేట మున్సిపాలిటీలో రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీ కావాలా, ఆదిపత్యం చాలా ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ కావాలో నిర్ణయించు కోవాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సదాశివపేటలో రోడ్ షో నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద, 26వ వార్డులో,12వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సదాశిపేట మున్సిపాలిటీ లో 300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 26 నెలలు అయినప్పటికీ ఒక్క రూపాయి పని చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రెండు వేల పెన్షన్ 4000 ఇస్తానని ఇవ్వలేదని, మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇవ్వలేదని, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు స్కూటీలు ఇస్తానని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భూముల ధరలు పాతాళానికి పడిపోయాయన్నారు. భూములు కొనేవారు కరువయ్యారని కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సదాశివపేటలో తాగునీటి సౌకర్యం కల్పించామని అన్నారు. జాతీయ రహదారిపై సెంటర్ లైటింగ్ ఏర్పాటు, 50 పడకల ప్రభుత్వాసుపత్రి, మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు, సీసీ రోడ్లు సిసి డ్రైనేజీలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని 26 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. పోలీస్ అధికారులు తమ కార్యకర్తలను బెదిరిస్తున్నారని సమాచారం ఉందని, పోలీస్ అధికారులు న్యాయపరంగా చట్టపరంగా పనిచేయాలని కార్యకర్తలను వేధిస్తే తమ ప్రభుత్వం వచ్చాక వారి సంగతి చూస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలో సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు వివరించారు. మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే కాబట్టి ప్రజలు గమనించి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి,మాజీ కార్పొరేటర్ సపాన్ దేవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బిఆర్ఎస్ అభ్యర్థులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు పెద్దపీట వేయాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ - వనజాతర ఏర్పాట్ల తనిఖీ



పాపన్నపేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : ఏడుపాయల వనజాతరకు సామాన్య భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపడుతున్న ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో జాతర ఏర్పాట్ల పనుల ప్రగతిని జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,త్రాగునీటి సౌకర్యార్థం సంపు,భక్తులు స్థానాలు ఆచరించే దగ్గర,బార్కేడింగ్,తాత్కాలిక మరుగుదొడ్లు సౌకర్యాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఫిబ్రవరి 15 మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఏడుపాయలలో జరిగే అతి పెద్ద జాతరకు లక్షలాది మంది భక్తులు తరలి రానున్నందున అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. జాతరలో పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని,పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి చెత్తా చెదారం తరలించేందుకు గ్రామ పంచాయతీ వాహనాలను ఉపయోగించుకోవాలన్నారు. త్రాగునీటికి సంబంధించి నల్లా ట్యాప్ బిగించి ట్రయల్ రన్ నిర్వహించి సిద్ధంగా ఉంచాలన్నారు. జాతర పరిసర ప్రాంతాలతో పాటు నదీ పరీవాహక ప్రాంతాల ఇరుపక్కల ఎస్ఈడీ విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,రోడ్ల భవనాల శాఖ ఈఈ వేణు, నాగభూషణం,మిషన్ భగీరథ ఈఈ సంపత్ కుమార్,పంచాయతీరాజ్,ఈఈ నరసింహ చారి,డిఎస్పీ ప్రసన్న కుమార్, తహసీల్దార్ సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# నారాయణపేట పరిరక్షణ బిజెపికే సాధ్యం

## కాంగ్రెస్ కు ఓటేస్తే జిల్లా పోతది...ఆస్పత్రి రాదు.
## కేంద్రం నిధులతోనే అభివృద్ధి
## ఎన్నికల ఇంఛార్జి రాజ్ కుమార్ పాటిల్, నామాజీ



నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8(జనం సాక్షి) : నారాయణపేట పట్టణ పరిరక్షణ బీజేపీకే సాధ్యమని ఎన్నికల ఇంఛార్జి రాజ్ కుమార్ పాటిల్,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు.కేంద్రం ఇచ్చిన నిధులతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి కి పట్టం కట్టాలని కోరారు. ఆదివారం మిగతా3లో




# ఘనపూర్ గ్రామంలో పెద్ద పులి

## –ఆనవాళ్లను గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

నంగునూర్ ఫిబ్రవరి 8( జనం సాక్షి) నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. శనివారం రోజు రాత్రి ఘనపూర్ గ్రామంలోని కరెడ్ల బాల్రెడ్డి వ్యవసాయ బాయ్ వద్ద పెద్దపులి లేగ దూడను చంపడంతో గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఆదివారం రోజు ఉదయం ఫారెస్ట్ అధికారులు సిద్దార్థ రెడ్డి వారి బృందం గ్రామంలో పర్యటించి సంఘటన స్థలంలో పెద్దపులి ఆ నావాళ్లను గుర్తించి సమీప గ్రామ గ్రామాల ప్రజలందరూ రాత్రిపూట ఎవరు కూడా బయటకు వెళ్ళవద్దని పలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# కానిస్టేబుల్ సస్పెన్షన్

## - ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాడన్న నెపంతో సస్పెండ్
## - ఉత్తర్వులు జారీచేసిన సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మీ పెరుమాళ్




చేర్యాల ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినందుకు, పోలీస్ ప్రవర్తనా నియమా వళిని ఉల్లంఘించినందుకు కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కమలపురం రమేష్‌ను సస్పెండ్ చేస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు. వారి వివరాల ప్రకారం.. చేర్యాల మున్సిపాలిటీ 2వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిగా కానిస్టేబుల్ రమేశ్ భార్య పోటీ చేస్తుంది. ఆమెకు మద్దతుగా రమేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఆధారాలతో సహా నిరూపితం అయింది. అదే విధంగా హెడ్ క్వార్టర్స్ లో డ్యూటీకి హాజరు కావాలని ఆదేశించినప్పటికీ, సదరు కానిస్టేబుల్ విధులకు హాజరు కాకుండా ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరై, క్రమశిక్షణా రాహిత్యాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. బాధ్యతాయుతమైన పోలీస్ వ్యవస్థలో ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమావళి 1964 లోని రూల్ 3 మరియు 5 (సబ్ రూల్ 4) ప్రకారం నేరం, అనైతికం అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ నియమావళి, 1991 ప్రకారం, క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యే వరకు కానిస్టేబుల్ రమేష్ ను సస్పెన్షన్స్ చేస్తూ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.



## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్**

కోహెడ ఫిబ్రవరి 08: (జనం సాక్షి): మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోహెడ ఎస్సై పుల్లా అభిలాష్ విజ్ఞప్తి చేశారు. కోహెడ మండల పరిధిలో గుట్టల ప్రాంతంలో పులి సంచరిస్తుందని తెలిపారు. ఆరెపల్లి వైపు పులి సంచారం అని ప్రచారం జరుగుతున్నాశీదునా మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అలాగే పశువులను ఇంటివద్దనే కట్టేయాలానీ, చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, ప్రజలు జాగత్తగా ఉండాలన్నారు. రైతులు పంట పొలాల దగ్గరికి ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.కూరేళ్ళ గ్రామం లో ప్రజల కు అవగాహన కల్పించారు. అలాగే తప్పనిసరి వెళ్లాల్సి వస్తే జాగ్రత్త గా ఏదయినా కర్ర లాంటివి చేతిలో పట్టుకొని వెళ్లాలని ఎస్సై అన్నారు. ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటా

ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి



సిద్దిపేట( నంగునూరు), ఫిబ్రవరి 8( జనం సాక్షి)
అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులను పరామర్శించి అధైర్య పడదు అండగా ఉంటానని ప్రముఖ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చిన్నకోడూరు గ్రామానికి చెందిన జెర్రీపోతుల ఎల్లవ్వ ఇటీవల గుండె చికిత్స చేయించుకున్న విషయం కుండే తిరుపతి వంగ రాజేశ్వర్ రెడ్డి కి తెలియ జేయగా, ఆదివారం రోజు వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెబుతూ రూ. 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే మహమ్మద్ హుస్సేన్ గారు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారని తెలిసి, వారిని కూడా పరామర్శించి మనోధైర్యం నింపారు. కష్టకాలంలో మీకు తోడుగా ఉంటానని తెలిపారు. వారికి కూడా రూ. 5,0 00/- ఆర్థిక సహాయం అందజేసి, అవసరమైన సహాయం ఎప్పటికప్పుడు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇట్టబోయినా శేఖర్, టీంకు రాజేష్, ఒగ్గు రమేష్, బట్టు వంశీ, కోనేటి మహేష్, పోచయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో... మా గొప్ప తనం !

పెబ్బేరు ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
ఎన్నికల ప్రచారంలో ఎవరి గొప్పతనం వారిదే. పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో ఆదివారం చోటు చేసుకున్న సంఘటన ఐక్యతకు నాందే అనిపిస్తుంది. పార్టీలు వేరైనా మన జెండా ఒకటే అని నిరూపించారు. ఎన్నికల ప్రచార నిమిత్త ఎదురెదురు తారాసపడి బొట్టు పెట్టుకుని గొప్పతనం చాటుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ మహిళా అభ్యర్థి సింహం గుర్తుతో పోటీ చేస్తున్నా మహిళా అభ్యర్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని గెలిచిన ఓడిన మనము ఒకటే అని మాట్లాడుకోవడం ఆశ్చర్యపరిచింది.



# ఖిల్లాలో ఘనంగా ఈదమ్మా జాతర ప్రారంభం

టి. సాయి చరణ్ రెడ్డి



ఖిల్లా ఘనపురం, 8, ఫిబ్రవరి, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఆదివారం ఈదమ్మా జాతర అంగరంగ వైభావంగా ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి ఆలయ సిబ్బంది ప్రతేక అలంకరణలు చేశారు. అమ్మవారి వారి జాతర సందర్బంగా మొదటి పూజ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టీ. సాయి చరణ్ రెడ్డి స్థానిక నాయకులు ఆగారం ప్రకాష్ తదితర నాయకులతో కలసి పట్టు వస్రలను అందచేశారు. వారం రోజుల పాటు జరిగే జాతర కు చుట్టూ గ్రామాల నుండి, ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులను తీర్చుకుంటారని గ్రామ దేవత ఈదమ్మా తల్లి ఆశీస్సులు భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్బంగా టీ. సాయి



చరణ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆగారం ప్రకాష్,లచ్చి రెడ్డి, గోనెలా నగేష్, లింగ స్వామి,క్యామా శ్రీ రాములు, క్యామా శ్రీనివాసులు, మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 8(జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్య మాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభా వాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని ఎస్పీ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నారాయణ పేట జిల్లాలో 04 మున్సిపా లిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామా జిక మాద్య మాలలో షేర్ చేసిన చట్ట ప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్ ,ట్విట్టర్ ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపు లలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడి యోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసు లు నమోదు చేయబడు తాయి అని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టు లు చేసిన, ఫార్వర్డ్ జాగ్రత్తగా గమనించి చేయాలని సూచించారు.

## రాజగోపాల్పేట హిందు వాహిని గ్రామ కమిటీ ఎన్నిక

నంగునూర్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో హిందు వాహిని జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మండల అధ్యక్షులు సూర్య ప్రధాన కార్యదర్శి గోవిందారం సాయికుమార్ ఆధ్వర్యంలో గ్రామ నూతన కార్యవర్గాన్ను కోవడం జరిగింది. అధ్యక్షులుగా పోలోజు సాగర్ ఉపాధ్యక్షులుగా కొంక శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ కోశాధికారిగా ఖాతా రాజశేఖర్ కార్యదర్శిగా ఖాత పరశురాములు ప్రచార కార్యదర్శిగా ఆకారం స్వామి గౌరవాధ్యక్షులుగా నాంపల్లి నరేష్ గౌరవ సలహాదారులుగా సాయికుమార్ మహేష్ కార్యవర్గ సభ్యులుగా విద్యాసాగర్ ఆకుబత్తిని నర్సింలు మహేష్ ప్రవీణ్ మహేష్నియమిం చబడ్డారు. గ్రామంలో వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హస్తం గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం

ఇంటి ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి తూడి శారదామేఘారెడ్డి



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 8 జనంసాక్షి
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి తూడి శారదామేఘారెడ్డి,వనపర్తి పట్టణంలోని 31 వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టారు. 31 వ వార్డు అభ్యర్థి అయిన బండారు విజయ లక్ష్మి ని గెలిపించాలని కోరుతూ తూడి శారద మేఘారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి తూడి శారదామేఘారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో వనపర్తి పట్ట ణంలోని ప్రతి వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, మహి ళలను గౌరవించుకునే విధంగా ఇందిరమ్మ చీరలు పంపిణీ లాంటి అనేక సంక్షేమ పథకాలను చేపట్టి నిరుపేదలకు తోడుగా కాంగ్రెస్ పార్టీ మరియు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ఎల్లవేళలా తోడు ఉంటారు. 31 వార్డులో నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజా సమస్యలను ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ద్వారా పరిష్కరిస్తున్న విజయలక్ష్మి రాధాకృష్ణ ను హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి తూడి శారదా మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో 31 వార్డ్ కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి విజయలక్ష్మితో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, పెద్దలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చెత్త కుప్పలో పసికందు



**చిలప్ చేడ్ :** మండలంలోని బద్రియ తండాలో దారుణం చోటు చేసుకుంది. అప్పుడే పుట్టిన పసికందును తల్లి చెత్త కుప్పపై పడేసిన ఘటన ఆదివారం నాడు చోటు చేసుకుంది. తండా ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం తండాకు సమీపంలోని పెంటకుప్పలో పసికందు ఏడుపు శబ్దం రావడంతో అక్కడే పొలం పనులను నిర్వహిం స్తున్న వారు పెంటకుప్పలో ఏడుస్తున్నా పసికందును గమనించి అంగన్వాడీ టీచర్ మాలోత్ అనితకు సమాచారం ఇవ్వగ వారు పసిపాపను తీసుకొని స్థానిక పోలీసులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషి మాత కు సమాచారం అందించివారి సహకారంతో మెదక్ మాత శిశు సంరక్షణ కేంద్రానికి చైల్డ్ వెల్ఫేర్ అధికారుల వద్దకు తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యం బాగుందని డా. చంద్ర శేఖర్ తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ కుణ్య నాయక్, ఏఎస్ఐ నర్సింలు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సంతోషిమాత, అంగన్వాడి టీచర్ మాలోత్ అనిత, పాల్గొన్నారు.



# నందాల రాధిక శ్రీనివాసును గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**

తూప్రాన్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి):
13 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థిగా తూప్రాన్ చెందిన నందాల రాధిక శ్రీనివాస్ ను గెలిపించండి అభివృద్ధి అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. తూప్రాన్‌లో ప్రచార ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. పనిచేస్తానని గెలిపించిన ఎమ్మెల్యే కేసీఆర్ ఫామ్ హౌస్కే పరిమితం అయ్యారని 12 సంవత్సరాలుగా ఒకసారి కూడా రాలేదని ప్రజల సమస్యలు ఎప్పుడు పట్టించుకుంటాడన్నారు. తూప్రాన్‌కు రూ.15 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పాదయాత్రలో తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. రాధిక శ్రీనివాసును గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నాను వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని



ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ఆదివారం ప్రచారంలో భాగంగా తూప్రాల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. వార్డుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నారు. తూప్రాన్‌లో వార్డు మహిళలు యువకులతో తన అనుచరులతో వ్యాలెం గ్రహించారు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో వాడు సభ్యునిగా సమస్యలు పరిష్క రించాలని మళ్లీ గెలిపిస్తే వార్డు మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థిస్తు న్నారు. కాంగ్రెస్ పార్టీతోనే



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేస్తానని హోటళ్లకు హామీ ఇస్తు న్నారు. తూప్రాన్ ను అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తనని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఓటర్లకు హామీ ఇస్తున్నారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పాటించార్జిలు నందాల లక్ష్మీ నరసింహులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట పరిరక్షణ బిజెపికే సాధ్యం

నారాయ ణపేటలో బిజెపి రాష్ట్ర నాయ కులుకే.రతంగ్ పాండు రెడ్డి, జిల్లా బిజెపి జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ఇంఛార్జి శ్రీకాంత్ తో కలిసి విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే కొట్లాడి సాధించుకున్న నారాయణపేట జిల్లా పోతుందని జిల్లా ఆస్పత్రి తిరిగి పట్టణానికి రాదని హెచ్చరించారు.బిజెపిని గెలిపిస్తే జిల్లా ఉంటుంద ని,ఆస్పత్రి తిరిగి వస్తుందని స్పష్టం చేశారు.
మున్సిపాలిటీ లలో కేంద్రం ద్వారా వచ్చిన నిధులు, ప్రజల నుంచి వచ్చిన పన్నుల ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు.

అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి చిల్లీ గవ్వ ఇవ్వ లేదనివిమర్శించారు.మాటలు మాత్రం కోట్లు చేతల్లో చిల్లీ గవ్వలేదనిఅన్నారు.అభివృద్ధి చేస్తామని కోట్లాది నిధులు ప్రకటిస్తు న్నారని ఓట్ల కోసం జూటా మాటలు ఆడుతు న్నారని అన్నారు.గతంలో గత మంత్రులు పోటీ పడి స్టేడియం అభివృద్ధికి 20 కోట్లు ప్రకటించారనీ గుర్తు చేశారు.ఇప్పటికి వరకు ఒక్క పైసాఇవ్వలేదన్నారు.అమృత్ పథకం ద్వారా కేంద్ర ప్రభు త్వం నిధులు ఇస్తుంటే దానిని రాష్ట్ర ప్రభు త్వం ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తూ మంత్రు లు,ఎమ్మెల్యేలు చేస్తు తప్పుడు ప్రచారం చేసుకుం టు న్నారనీ మండిపడ్డారు.అమృత్ పథకానికి నిధులు ఎక్కడినుంచి వస్తున్నాయో కూడా అవగాహన లేకుండా మాట్లాడు తున్నారనీ విమ ర్శించారు.అమృత్ పథకంలో అభివృద్ధి పనులకు కేంద్రం తన వాటా ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా పెండిం గ్ లో పెడుతుందనీ అన్నారు.
కేంద్రం ఇస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని చెప్పా ల్సిన కక్కుర్తి హడావిడి మంత్రులకు ఎందుకనీ ప్రశ్నించారు.కేంద్రానికి పన్ను లు కడితే ఇస్తుందనీ ఆ నిధు లే రాష్ట్రానికి వస్తున్నా యని అని కొందరు మాట్లాడుతు న్నారనీ అన్నారు.తెలంగాణ దేశంలో ఉందా లేదా అని అడుగుతున్నానని అన్నారు.ప్రజలు కడుతున్న పన్నుల నుంచి కాకుండా కాంగ్రెస్ నేత ల ఇండ్ల నుంచి ఆస్తులుఅమ్మి రాష్ట్ర ప్రభుత్వం నడుపుతు న్నారాచెప్పాలన్నారు. ఓట్ల కోసం జూటా మాటలు మానుకోవాలనీ హితవు పలికారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న పార్టీ బీజేపీ అన్నారు.కాంగ్రెస్ ,బి ఆర్ ఎస్ ఒక్కటేనని పదేళ్లు బి ఆర్ ఎస్ దోచుకుంటే ఇప్పుడు కాంగ్రెస్ రెండున్న రేళ్లుగా దోచుకుంటున్నాయని అన్నారు.

అవినీతిలో కూరుకుపోయిన బి ఆర్ ఎస్,కాంగ్రెస్ లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు.అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరిగే లక్ష్యంతో మోదీ సర్కార్ పని చేస్తుం దన్నారు.వికసిత్ భారత్ లక్ష్యంతో 2047 నాటికి ప్రపం చ దేశాల సరసన అభివృద్ధి చెందిన దేశంగా నిలిపేందుకు పని చేస్తున్నారన్నారు.ప్రధాని మోదీ లక్ష్యం నెరవేర్చే విధం గా మున్సిపాలిటీల అభివృద్ధి చేసే అవకాశం బీజేపీ కి ఇవ్వాలని కోరారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణ పేరుతో నారాయణపేట జిల్లా తొలగి స్తారనే ప్రచారం జరుగు తుందన్నారు.నారాయణపేట జిల్లా తొలగిస్తేఊరుకునేది లేదనీ,నారాయణను జిల్లా కేంద్రం తరలిపోకుండా పెద్ద ఎత్తున పోరాటం చేసే శక్తి, అడ్డుకునే శక్తి బీజేపీకి మాత్రమే ఉందనీ స్పష్టం చేశారు.నారాయణపేట జిల్లా లో బీజేపీ కి మంచి ఆదరణ ఉందనీ ప్రజల విశ్వాసం కాపాడు కుంటామని అన్నా రు.ఈసమావేశంలో జిల్లా బిజెపి ,ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,మీడియా ఇంఛార్జి కిరణ్ పాల్గొన్నారు.



## పైడి శ్రీధర్ గుప్తా ఇంటింటి ప్రచారం

జనం సాక్షి ఫిబ్రవరి 8 నర్సాపూర్
నర్సాపూర్ మున్సిపాలిటీ పట్టణంలో 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పైడి శ్రీధర్ గుప్తా గెలుపు దిశగా కొనసాగుతున్నారు. వార్డులో ర్యాలీగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు ప్రజలు కాంగ్రెస్ పార్టీ జై శ్రీధర్ గుప్తా జై అంటూ ర్యాలీలను కొనసాగించారు. ఆదివారం ఈ సందర్భంగా శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని ప్రజలతో ఇంటింటి ప్రచారంలో చెప్పడం జరిగింది. అభివృద్ధికి తోడ్పడి ప్రజాపాలనలో వార్డును మరింత అభివృద్ధిగా చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వెంకట్రాంరెడ్డి అశోక్ కార్యకర్తలతో ఇతరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తా..

## 19వ బిఆర్ఎస్ అభ్యర్థి బరాడి రేణుక శివ

సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ 19వ వార్డు అభ్యర్థి బరాడి రేణుక శివ అన్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటల గారడితో ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

రేవల్లి, ఫిబ్రవరి 8 (జనంసాక్షి)
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన వడ్డెమన్ ఎర్ర బాలయ్య శనివారం సాయంత్రం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కాలనీకి చెందిన పెద్దలు, యువకులు అందరూ కలిసి వారి కుటుంబానికి తమ వంతుగా 5000/- ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సహాయం అందజేస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

## అభివృద్ధిలో కొమ్మూరు



గుండుమాల్ ఫిబ్రవరి 08(జనం సాక్షి)
గుండుమాల్ మండలంలోని కొమ్మూరు గ్రామ పంచాయతీలో కొమ్మూర్ తాండ అభివృద్ధి కొరకు రూ.12 లక్షలతో కాడా నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సీసీ రోడ్డుకు సర్పంచ్ వనజ గంగాధర్ గౌడ్ భుమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్స్ గ్రామ పెద్దలు ఆనందంగౌడ్, సుభాష్ గౌడ్, ధర్మ్య నాయక్, లోక్య నాయక్, రావ్య నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స నిమిత్తమై రెండు లక్షలు జగ్గారెడ్డి తక్షణ సహాయం

కొండాపూర్ ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
దాదాపు 15 రోజుల నుండి మన గ్రామానికి మొదుసు మహేందర్ హిమోఫాగోసైటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్ ఎల్ హెచ్) అనే వ్యాధి తో దాదాపు 15 రోజుల నుండి నలగాండ్ల సిటిజన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి చికిత్స పూర్తి కావడానికి 30 లక్షల వరకు అవుతుందని డాక్టర్లు తెలియజేశారు.రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్న టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు జగ్గారెడ్డి ఈ చికిత్స కొరకు తన వంతు వైద్య ఖర్చుల కొరకు ఆర్థికంగా 2 లక్షల రూపాయలు శనివారం ఇచ్చారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అలాగే గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం అందరూ కలిసి రోగి యొక్క కుటుంబానికి ఆదివారం నేడు గ్రామ సర్పంచ్ సి. రామచంద్ర రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు రెండు లక్షల నగదు వైద్య ఖర్చుల కొరకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రామచందర్, ఉపాధ్యక్షులు బి మల్లేశం, యువజన అధ్యక్షులు నరేందర్, ఉప సర్పంచ్ శివశంకర్, వార్డు సభ్యులు నరసమ్మ బుచ్చయ్య, రామ గౌడ్, నాయకులు రాములు, యాదయ్య, బందయ్య, రఫీ, పరమయ్య, సాయి కుమార్‌లు పాల్గొన్నారు.





## 19వ వార్డులో నాగరాజ్ గౌడ్ ఇంటింటి ప్రచారం

సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
సదాశివపేట పట్టణంలోని 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజ్ గౌడ్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున అభివృద్ధి పనులను వేగంగా చేపట్టే అవకాశం ఉందన్నారు. తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే, వార్డుకు రూ.5 కోట్ల వరకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు, వార్డులో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే ఒక్కో వార్డుకు రూ.8 కోట్ల నిధులు

**– జయ చైతన్య రెడ్డి**



సదాశివపేట ఫిబ్రవరి 8(జనం సాక్షి) : సదాశివపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జయ చైతన్య రెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట పట్టణంలోని 17,18,4 వార్డులలో ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా జయ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సదాశివపేట పట్టణంలోని 26 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే వార్డుకు 8 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తామని తెలిపారు. సీడీసీ చైర్మన్ గడిల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న,నాయకులు వసీం దాదా, షెజ్జీ, తుకారాం,నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కోతుల బెడదను నివారించడానికి ఆలయ కమిటీ వినూత్న ప్రయత్నం

నంగునూర్ ఫిబ్రవరి 8( జనం సాక్షి)
నంగునూరు మండలం కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, గురువారం పెద్ద పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారికి ముక్కులు చెల్లించుకోవడం



జరుగుతుంది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున కోతులు బెడద ఎక్కువైపోయి భక్తులకు ఇబ్బంది కలిగిస్తా ఉన్నాయి. ఆలయ కమిటీ సభ్యులు వినూత్న ఆలోచనతో చింపాంజీ వేషధారణలో కోతులను బెడదను నివారించడం జరుగుతుంది. దీంతో కోతులు బెదిరిపోయి ఆలయ పరిసరాల్లో కోతులు రావడానికి కోతులు జనుకుతున్నాయి.దీంతో భక్తులకు తాత్కాలిక ఉపశమనం కలగడంతో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సికింద్లాపూర్‌కు పెట్టెత్తిన భక్తులు

శివ్వంపేట ఫిబ్రవరి 8 జనంసాక్షి: మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతం కొండల మధ్య స్వయంభూగా వెలిసిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలల్లో భాగంగా నాలుగవ వారమైన ఆదివారం ఉమ్మడి జిల్లాలోని ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామివారి దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ పంచామృతాలతో అభిషేకం, అర్చన, వ్రత మండపంలో దంపతులు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను పెద్దసంఖ్యలో ఆచరించారు. అంతకుముందు భక్తులు కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించి, స్వామి వారికీ తల నీలాలు సమర్పించి, కొండపై ఉన్న దేవాలయానికి కాలినడకన చేరుకొని అక్కడ కూడా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. మరికొందరు భక్తులు కొండపైన, అలాగే కింది దేవాలయం స్వామి వారికీ ఒడి బియ్యం పోసి వారి మొక్కులు చెల్లించుకున్నారు. అయితే ప్రతి సంవత్సరం ధనుర్మాసం నుంచి ఉగాది వరకు ప్రతి ఆదివారం సికింద్లాపూర్ లక్ష్మి నృసింహా స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహించడం



ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతర వేడుకల సందర్భంగా ఆలయ పరిసరాలతో పాటు చుట్టూ పక్కాల ప్రాంతాలు, గుండం వద్ద శుచిశుభ్రత పనులు, కొండపై దేవాలయానికి భక్తులు నేరుగా చేరుకునేలా తగు ఏర్పాట్లు చేశారు. కుటుంబ సమేతంగా దేవాలయాన్ని గదిలో చిన్న భక్తులు ఆలయ పరిసరా ప్రాంతాలలో వంట మార్పు చేపట్టి సామూహిక వన భోజనాలు చేశారు. క్రింది దేవాలయంలో వద్ద కూడా ఎవరికీ ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. జాతరలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా





పోలీసులు ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షించారు. ఈ జాతర వేడుకల కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి శశిధర్, ఆలయ ప్రధాన పూజారి ధనుంజయశర్మ, అర్చకులు విద్యాకర్ చారి, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, అర్చక బృందం, సిబ్బంది, భక్తులు పెద్దసంఖ్యలో ఉన్నారు.

## ఆదరించండి... అభివృద్ధి చేస్తా

23వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి ముగిటి ప్రియాంక తులసి



సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు.

పట్టణంలోని 23వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్డు లు, సిసి డ్రైన్ లు,వీధి దీపాల ఏర్పాటు, వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అర్హులైన నిరు పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 10వ వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తా..

**– బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం**



సదాశివపేట ఫిబ్రవరి 8(జనం సాక్షి)
వార్డు ప్రజలు తనని ఆదరించి గెలిపిస్తే 10వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి సాతాని శ్రీశైలం అన్నారు. శుక్రవారం పట్టణంలో 10వ వార్డులో విస్తృత ప్రచారంలో ఇంటింటి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను నమ్మొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని అన్నారు. వార్డు ప్రజలు గతంలో ఒకసారి అవకాశం కల్పిస్తే వార్డును అభివృద్ధి పథంలో నడిపించినాని,మరోసారి అవకాశం ఇస్తే స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో వంగ రాజేశ్వర్ రెడ్డి



నంగునూరు, ఫిబ్రవరి 8, (జనం సాక్షి)
మండల పరిధిలోని గట్లమల్యల గ్రామానికి చెందిన గోజిగాల బిక్షపతి ఆహ్వానం మేరకు వంగ రాజేశ్వర్ రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం అదే గ్రామంలో బుద్ధి పోషయ్య కూతురు నూతన వస్త్రాల అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారికి ఆశీర్వాదాలు అందజేశారు. తదుపరి మంగళరహపు నర్సింలు తండ్రి రాములు మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అలాగే గట్లమల్యల సీతారాంపల్లి గ్రామానికి చెందిన బత్తుల వెంకట్, బాలయ్య తండ్రి మల్లయ్య ఆదివారం రోజు మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు.



# ఆదరించండి... అభివృద్ధి చేస్తా

### 22వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారం



సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి) ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఇండిపెండెంట్ అభ్యర్థి గారెల గౌరీదేవి తుల్జారం అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని, వార్డులో మంచినీటి సౌకర్యం, సీసీ రోడ్డు లు, సిసి డ్రైన్ లు,వీధి దీపాల ఏర్పాటు, వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా వార్డులో సొంత నిధులతో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా...ఈ కార్యక్రమంలో నాయకులు,మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే... వార్డును సొంత నిధులతో అభివృద్ధి చేస్తా..



**8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సి హెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్**

సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి) ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే వాడును సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎనిమిదో వార్డ్ అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అభ్యర్థి సిహెచ్ రేణుక శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా వార్డులో మంచినీటి సమస్య, రోడ్ల నిర్మాణం, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు, వీధి దీపాల ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. వార్డులో మైనార్టీ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యను జగ్గారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ల సహకారంతో వార్డులో అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తానని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో వార్డులో అభివృద్ధి కుంటపడిందని, వార్డులో కనీస అవసరాలు సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి ఓటు వేస్తే మోసపోతారని ప్రజలకు వివరించారు. అధికార పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే వార్డు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రేజింతల్ సర్పంచ్ ఆశిరెడ్డి, కోవూరి సత్యనారాయణ గౌడ్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదరించండి... అభివృద్ధి చేస్తా

**23వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి ముగిటి ప్రియాంక తులసి**




సదాశివపేట ఫిబ్రవరి 8 (జనం సాక్షి) ఆదరించి అధిక మెజార్టీతో గెలిపించండి.. వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని బిఆర్ఎస్ అభ్యర్థి ముగుటి ప్రియాంక తులసి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. తమ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సహకారంతో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందేలా చూస్తానని, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కులమతాలకు తావులేదు... అభివృద్ధే లక్ష్యం

### 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పటేల్ సంగీత జోరుగా ఇంటింటి ప్రచారం



మహబూబ్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : "కులమతాలు వద్దు... అభివృద్ధి ముద్దు" అనే నినాదంతో 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పటేల్ సంగీత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికులతో మమేకమై సమస్యలు తెలుసు కుంటూ, అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆమె వివరించారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాల ఏర్పాటు, పేదల సంక్షేమ పథకాలు వంటి అంశాల్లో జరిగిన పనులను గుర్తుచేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపించామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి తీసుకురా వడానికి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ప్రతి వర్గానికీ లబ్ధి చేకూరిందని, కులమత భేదాలు లేకుండా అందరికీ సమానంగా సేవలందించడం తమ పార్టీ ప్రత్యేకత అని తెలిపారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని పటేల్ సంగీతకు మద్దతుగా నినాదాలు చేశారు. డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం కనిపిస్తోందని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేశాయి. కులమతాలు వద్దు అభివృద్ధి ముద్దు అనే నినాదంతో 7వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ తరపున పటేల్ సంగీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం డివిజన్ ను ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడిగారు రెండవసారి బరిలో దిగిన పటేల్ సంగీత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





# సేవాలాల్ జయంతి ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యేకు అందజేత

వెల్దండ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల ఆహ్వాన పత్రికను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వెల్దండ గిరిజన సంఘం నేతలు అందజేశారు. ఈనెల 15వ తేదీన ఉదయం 11:00 గంటలకు గిరిజన భవనం వెల్దండ వద్ద జరుగు సేవాలాల్ మహారాజ్ జయంత్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలకు హాజరవుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజిత్ నాయక్, పంతుల నాయక్, లాలూ నాయక్, రాజు నాయక్, రమేష్, ఆకాష్, భీమ్లా, మరియు సర్పంచ్ బానావత్ రమేష్ నాయక్, తారా సింగ్, లక్ష్మీపతి, ఉప సర్పంచ్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

**రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి - తగుళ్ల కొండల్ యాదవ్**



వెల్దండ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామానికి చెందిన తాండ్ర లక్ష్మయ్య అనారోగ్యానికి గురై ఎస్విఎస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పోతేపల్లి గ్రామ సర్పంచ్ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కొండల్ యాదవ్ ఆసుపత్రికి వెళ్లి లక్ష్మయ్య ను పరామర్శించారు. అనంతరం వైద్యులను కలిసి లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితి విషయం తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలియజేశారు. అనంతరం లక్ష్మయ్యకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోతేపల్లి గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ మార్కండేయుడు, ఎగిరిశెట్టి శివ, అంజి యాదవ్, శివ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

– సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి

రేవల్లి, ఫిబ్రవరి 08 (జనంసాక్షి)

రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామానికి చెందిన వడ్డేమాన్ ఎర్ర బాలయ్య అనారోగ్య కారణాలతో శనివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి బాధిత కుటుంబానికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు టి. రామచంద్రయ్య, కాశిరెడ్డి, శేఖర్(జనంసాక్షి రిపోర్టర్), వార్డు మెంబర్లు ఈశ్వర్, రాములు, రాజు, అల్తాఫ్, ఖాజా, లక్ష్మణ్, రఫీక్, భీముడు, బంగారయ్య, భీమయ్య బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# మీ ఆడబిడ్డగా వస్తున్నా ఆశీర్వదించండి

**- 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి మానస హన్మంతు**

మక్తల్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి)
మీ ఆడబిడ్డగా వస్తున్నా నన్ను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ 14వ వార్డు అభ్యర్థి వాకిటి మానస హన్మంతు ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం మున్సిపాలిటీ 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి మానస హన్మంతు ఓటర్లను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రి వాకిటి శ్రీహరి ఆశీస్సులతో 14వ వార్డులో విజయం సాధించడం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి వాకిటి మానస హన్మంతు మాట్లాడుతూ స్థానిక మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో 14వ వార్డు అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. తాను నిత్యం 14వ వార్డు ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఓటర్లు ఆశీర్వదిస్తే, వార్డులోని ప్రతి సమస్యను పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి వాకిటి మానస హన్మంతు హామీ ఇచ్చారు. ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి వాకిటి మానస హన్మంతు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీలో బీజేపీ అభ్యర్థులను గెలిపిశీచండి

**క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు**

మక్తల్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపాల్టీలో బీజేపీ అభ్యర్థులను గెలిపిశీచండని క్రిష్ణ మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం బీజేపీ చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని అన్నారు. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద దాదాపు 15 కోట్లు మంజూరు చేయించి ఇప్పటికే 7 కోట్ల నిధులు ఇప్పించింది. అంతే కాదు దేశం మొత్తం పైన మున్సిపల్టీ ల అభివృద్ధి కీ కేంద్రం లోని ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం ప్రతేక చొరవ చూపిస్తూందని అన్నారు. అంతే కాదు అన్ని వర్గాల వారి సమగ్ర అభివృద్ధికి అనేక పథకాలను తీసుకు రావడంతో పాటు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన అవినీతి రహిత పాలన అందిస్తూ ముందుకు వెళ్తున్నారు. కావున మక్తలోని ప్రతి ఓటరు బీజేపీ కమలం పై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు డి రాఘవేంద్ర, కరిమని తిమ్మప్ప పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కార్యకర్త కేతావత్ లోక్య నాయక్ మృతి

**- మృతిని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టి. సాయి చరణ్ రెడ్డి**

ఖిల్లా ఘనపురం, 8, ఫిబ్రవరి, (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల పరిధిలో లోని ఆముదం బండ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కేతావత్ లోక్య నాయక్ మృతి చెందిన సంఘటన శనివారం చోట చేసుకుంది వివరాలకు వెళితే కేతావత్ లోక్య నాయక్ (52) గత రెండు సంవత్సరాల నుండి మూత్ర పిండల సమస్యలతో బాధపడుతున్నారు కిడ్నీ సమస్యలు తీవ్రం కావడం తో వైద్యులు
గత ఏడాది క్రితమే ఒక కిడ్నీ ని తొలగించడం జరిగింది. అప్పటి నుండి ఇంటికే పరమైతమైన లోక్య నాయక్‌కు వారి కుటుంబ సభ్యులు రోజు డయాలిసిస్ చేపిస్తు వస్తున్నారు కాగా శనివారం ఆరోగ్యం విషమించడం తో లోక్య నాయక్ మరణించడం జరిగింది, మృతునికి భార్య తార బాయ్, ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మొగపిల్లలు ఉన్నారు, ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు టీ. సాయి చరణ్ రెడ్డి ఆముదం బండ తండాకు చేరుకొని లోక్య నాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు తక్షణ సహాయం క్రింద 5000 రూపాయలను మృతుని కుటుంబ సభ్యులకు అందచేశారు. లోక్య నాయక్ కుటుంబనికి అన్ని విధాలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమం లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను నాయక్, ఇస్లావత్ లక్ష్మణ్, ఇస్లావత్ శ్రీను,ఇస్లావత్ తర్యా, కేతావత్ నెహ్రు, కేతావత్ గుండ్య, కేతావత్ రెడ్యా ఇస్లావత్ రవీందర్, తదితరులు ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

**బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ ప్రసాద్ గౌడ్**

వెల్దండ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఉప్పు మదన్ మోహన్ రావుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 48 వేల రూపాయలు చెక్కును సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిటిసి చల్లా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం వరమని ఎంతోమంది పేదలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఉప సర్పంచ్ చొప్పరి, రామకృష్ణ, వార్డు సభ్యులు లస్కర్ అఖిల



వెంకటేష్, వెల్దండ వాసవీ క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు కాసోజు బ్రహ్మచారి, సిలికేశ్వరం యాదయ్య, పడాల వెంకటేష్, గ్రామ పీసీసీ అధ్యక్షుడు ఉప్పు వెంకట్ రావు, ముంత అంజయ్య, పకాడి.పరమేష్,పకాడి.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# 7వ వార్డు అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి నవిద్ పాషాను గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి**



మక్తల్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి)
మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో 7వ వార్డు నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవిద్ పాషాను ఆశీర్వదించి అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లలో తాను చేపట్టిన అభివృద్ధి తప్ప రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హడావిడిగా ఏదో చేస్తున్నావని చెప్పుకునేందుకు రోడ్డు పనులు ప్రారంభించడం తప్ప వాటికి అనుమతులు కూడా రాలేదన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి ఒకటి అమలు చేయలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మరోసారి ప్రజలను ఓటర్లను మోసం చేయడం లక్ష్యంగా



పనిచేస్తుందని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మక్తల్ మున్సిపల్ అభివృద్ధికి గతంలో ఎమ్మెల్యే గా తాను పెద్ద ఎత్తున నిధులిచ్చి ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈ ఎన్నికల్లో 7వ వార్డు అభ్యర్థిగా పోటీచేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి నవిద్ పాషా ను ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చిటెం రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్త, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, ఎన్నికల ఇంచార్జి యాదవ్, నాయకులు రాజుల ఆశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు

గద్వాల నడిగడ్డ,ఫిబ్రవరి 8 (జనం సాక్షి)
అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యం ర్థులు ఈ నెల 9వ తేదీ నుండి https://ipr.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

# 73 మంది ఉద్యోగులు వినియోగించుకున్న పోస్టల్ బ్యాలెట్

**- మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 8 (జనంసాక్షి):మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం రోజు మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓట్లను వినియోగించుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల నుంచి వచ్చిన పోస్టులు బ్యాలెట్ లను అధికారులు తీసుకున్నారు. మొత్తం 73 పోస్టల్ బ్యాలెట్లు వచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మార్మోగిన శివ నామస్మరణం



ఖిల్లా ఘనపురం, ఫిబ్రవరి 8 (జనం సాక్షి): ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక కుర్వ విధి శివాలయంలో ఆదివారం ఇరుముడి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో పరమ శివునికి ప్రత్యేక పూజలు అభిషేకలు ఆలయ కమిటీ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పరమేశ్వరుని మాలధారణలో ఉన్న స్వాముల ఇరుముడి కార్యక్రమన్ని గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న స్వాముల, భక్తుల భజనల తో దేవాలయ ప్రాంగణం శివ నామస్కరణం తో మార్మోగింది అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, శివాలయం గ్రామ ప్రధాన విధుల నుండి బస్టాండ్ వరకు ఇరుముడి స్వాములు ఊరేగింపు చేపట్టారు గ్రామస్థులు స్వాముల పాదయాత్ర గ్రామ పొలిమేర వరకు సాగనంపారు. స్వాములు అక్కడి నుండి శ్రీశైలం కు పాదయాత్ర గా వెళ్లారు. ఈ కార్యక్రమంలో శివ గురు స్వాములు నాగరాజు, వెంకటయ్య, శివ, మల్లేష్,శేఖర్, బబ్లు చారీ, కుర్మయ్య,ఆంజనేయులు, వెంకటయ్య, స్థానిక నాయకులు ఆగారం ప్రకాష్, నగేష్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**వైభవంగా మహా పడిపూజ, శివపార్వతుల కళ్యాణం**



జడ్చర్ల, ఫిబ్రవరి 8 (జనంసాక్షి): మండల పరిధిలోని నసురుల్లాబాద్ తండాలో ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ, శివపార్వతుల కళ్యాణం, శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం ఆదివారం నిర్వహించిన వేడుకల్లో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన శోభాయాత్రలో శివ స్వాముల భజనలు, కీర్తనలతో తండా పరిసర ప్రాంతాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవం కృష్ణయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించగా వివిధ జిల్లాల నుండి శివ స్వాములు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆ ప్రాంతమంతా శివనామస్మరణతో మారుమోగింది. కార్యక్రమంలో రమేష్, శ్రీకాంత్, జైపాల్ రెడ్డి గురుస్వాములతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

**శివ స్వాములకు అన్నప్రసాద పంపిణీ**



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (జనంసాక్షి): బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో మంగనూరు యువత ఆధ్వర్యంలో కె.ఎల్.ఐ కాలువ పక్కన గల హనుమాన్ దేవాలయ ఆవరణలో పదవ తరగతి 2002-2003 మంగనూరులో చదివిన విద్యార్థులు శ్రీశైలంవెళ్తున్న శివ స్వాములకు, కాలినడకన వెళ్తున్న భక్తులకు అన్న ప్రసాదం, అల్పాహారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మంగనూరు యువత నాయకులు షాగాల అశోక్, మేకల యాదయ్య, పిట్టల భీమయ్య, పుట్ట బాలరాజు, విద్యార్థి బృంద మిత్రులు మల్లికార్జున్, తిరుపతయ్య, కురుమూర్తి, మోహన్, కొండయ్య, జ్యోతి, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న గుండ సంతోష్



మహబూబ్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా 21వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి గుండ సంతోష్ తన ప్రచారంతో ఓటర్లను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆయన విస్తృతంగా పర్యటించి, కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

**ప్రజా సమస్యలే అజెండాగా..**

ప్రచారంలో భాగంగా సంతోష్ గడపగడపకూ వెళ్లి స్థానికులతో ముచ్చటించారు. తాగునీటి ఎద్దడి, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల కొరత వంటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గత పాలకులు డివిజన్ అభివృద్ధిని విస్మరించారని, తనను గెలిపిస్తే మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే మున్సిపాలిటీల్లో బీజేపీ విజయం సాధించాలి. 21వ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత నాది" అని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మానవ సంపూర్ణ ఆరోగ్యానికి జీవన యోగ శిక్షణ తోడ్పాటు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 8 (జనంసాక్షి): సప్త ఋషి యోగ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో తెల్లవారుజామున, సాయంత్రం సమయంలో నిర్వహించిన జీవన యోగ శిక్షణ ముగిసినట్లు యోగా గురువు బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ తెలిపారు. ఆదివారం నాడు నిర్వహించిన సత్సంగానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. నిత్యజీవితంలో యోగా తప్పనిసరి అని సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ యోగ శిక్షణ పొంది ఉండాలని ఆయన సూచించారు. ఆదివారం శిక్షణ పొందిన యోగా విద్యార్థులచే ప్రత్యేకంగా అగ్నేహోత్రం ధ్యానం సత్సంగం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. యోగాతో కలిగే లాభాలను పలువురు విద్యార్థులు అభిప్రాయాలను పంచుకున్నారు. యోగ శిక్షణ అనంతరం కూడా నిత్యజీవితంలో పాటించాలని గురువు సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్ల ఈశ్వర్ రెడ్డి, దొడ్ల ఇందుమతి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచిపెద్ది శివ కుమార్,సుధా రాణి, అర్చన, విజేందర్ రెడ్డి, నందకిషోర్, కవిత, చంద్రకళ, వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్న 200 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



యోగా గురువు
బీరెల్లి చంద్రారెడ్డి గురూజీ





# పోలింగ్ స్లిప్పుల పంపిణీ త్వరగా పూర్తి చేయండి బిఎల్ఓలకు ఆదేశం

**– అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్**

మహబూబ్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : పదవ తరగతి పరీక్షలు భయపడకుండా సమయాన్ని వృధా చేయకుండా చదువుకోండి అని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ అన్నారు. మహబూబ్నగర్ కార్పొరేషన్ పరిధిలోని వీరన్నపేట , భూత్పూర్ మున్సిపాలిటీ , దేవరకద్ర మున్సిపాలిటీలో బి ఎల్ ఓ ల ద్వారా పోలింగ్ స్లిప్పులను పంపిణీ ప్రక్రియను పరిశీలించడం జరిగింది దేవరకద్ర ఎన్నికల సిబ్బందికి పంపిణీ చేయు సామాగ్రిని పరిశీలించారు. కోయిలకొండ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ సందర్శించడం జరిగింది. అక్కడ పదవ తరగతి విద్యా ర్థినిలకు పరీక్షలు దగ్గర పడుతున్నందున వారిలో ధైర్యాన్ని నింపుతూ పరీక్షలు సమయాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని సబ్జెక్టులలో ఎక్కువ మార్కులు సాధించే విధంగా ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయుల తో తెలుసుకొని భయపడకుండా పరీక్షలు రాసి మన జిల్లాలో ఉత్తీర్ణత శాతాన్ని ఈ సంవత్సరం పెంచాలని చెప్పడం జరిగింది. తర్వాత అందరూ విద్యార్థినిలతో కలిసి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.

## అరవై ఐదేళ్ల ఏళ్ల వృద్ధురాలి నేత్ర దానం

**- మరో ఇద్దరికి చూపునిచ్చిన మహిళా**



మక్తల్, ఫిబ్రవరి 08 (జనంసాక్షి) నర్వ మండల పరిధిలోని పాతర్చెడ్ గ్రామానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు పులుసు అమ్మక్క నేత్రదానం చేసి తన మరణానంతరం మరో ఇద్దరు వ్యక్తులకు ఈ లోకాన్ని చూసే మహత్తర అవకాశాన్ని కల్పించారు. ఆమె కుమారులు నర్సింలు, రమేష్‌ల కోరిక మేరకు అమ్మక్క నేత్రాలను ఆదివారం హైదరాబాద్‌కు చెందిన ఎల్వీ ప్రసాద్ ల్యాబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ కందుకూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నేత్రదానం చేయడంవల్ల ఇద్దరు వ్యక్తులకు ప్రపంచాన్ని చూసే అదృష్టం కల్పించినట్లయ్యిందన్నారు. కుటుంబ సభ్యులు పులుసు రమేష్,నర్సింలు లను క్లబ్ సభ్యులు, డాక్టర్ లు, గ్రామస్తులు అభినందించారు.

## జోరుగా బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

**- మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి**

నారాయణపేట జిల్లా బ్యూరో పిబ్రవరి 8 (జనం సాక్షి): జోరుగా బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం నిర్వహించిన, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి నారాయణపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ తరపున 8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి అమ్మపల్లి శిరీష చెన్న రెడ్డి లకు మద్దతుగా నారాయణపేట మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ నారాయణపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే పేట మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపి స్తామని అన్నారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపాలిటీ ఇంచార్జిగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనగామ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, వార్డు అధ్యక్షుడు నాగరాజ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తల కుటుంబాలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పరామర్శ

ఉర్కొండ ఫిబ్రవరి 08, (జనం సాక్షి)
మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూర రమేష్ తండ్రి బచ్చలకూర జంగయ్య , జగబోయినపల్లి గ్రామానికి చెందిన పార్టీ వార్డ్ మెంబర్ కనుగుల శ్రీనివాసులు నానమ్మ శాంతమ్మ అనారోగ్యంతో మరణించారు. ఆదివారం రోజు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చెల్లగొల్ల లక్ష్మారెడ్డి వారి స్వగృహాలకు చేరుకొని మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆధైర్య పడవద్దని పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య,పార్టీ సీనియర్ నాయకులు గిరి నాయక్, జంగయ్య,మాజీ సర్పంచులు కృష్ణ గౌడ్, కవితా మణిపాల్ రెడ్డి, మండల నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిలిస్తే పలికే.. తెలిస్తే వచ్చే అలేఖ్య తిరుమల్‌ను ఆశీర్వదించండి

**మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి**



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 8 జనంసాక్షి
పిలిస్తే పలికే,తెలిస్తే వచ్చే అలేఖ్య తిరుమల్ ను ఆశీర్వదించండని,నిస్వార్థ సేవకుడు,నిత్యం అందుబాటులో ఉండే తిరుమల్ గెలుపు, వార్డు అభివృద్ధికి మలుపు అని,మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి,33వార్డు బి.ఆర్.ఎస్ అభ్యర్థి ఉంగ్లం అలేఖ్య తిరుమల్ తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ ప్రజల సమస్యను తన సమస్యగా భావించి అందుబాటులో ఉండి పరిష్కరించే,ఉంగ్లం.అలేఖ్య తిరుమల్‌ను గెలిపించాలని రావుల కోరారు. రెండు సార్లు కౌన్సిలర్‌గా గెలిచి 33వార్డు అభివృద్ధి చేశారని, స్వార్థం కోసం,అధికారం కోసం మాయమాటలు చెప్పే నాయకులను నమ్మవద్దని అన్నారు. అలేఖ్య తిరుమల్‌ను గెలిపిస్తే నిరంజన్ రెడ్డి, నేను అండగా ఉండి అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## దర్గా ఆవరణలోని పిచ్చి మొక్కల తొలగింపు

**ఉదారత చాటుకున్న బొల్లంపల్లి క్షేత్ర సహాయకుడు**

వెల్దండ ఫిబ్రవరి 08 (జనంసాక్షి) : వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీలో వాగు సమీపంలో వున్న దర్గా వద్ద ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ఉదారత చాటుకున్నాడు ఓ యువకుడు. బొల్లంపల్లి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కానుగుల వెంకటేష్ తన సొంత ఖర్చులతో దర్గా వద్ద భక్తుల సౌకర్యార్థం కోసం జెసిబి సహాయంతో మొక్కలను తొలగించామని తెలిపారు. అనంతరం ఆయనకు గ్రామ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# 7వ డివిజన్‌లో కమలం జోరు

**- బీజేపీ అభ్యర్థి మిట్ట మిది బాలరాజ్ ఇంటింటి ప్రచారం**
**- ఎంపీ డీకే అరుణ సహకారంతో అభివృద్ధి హామీ**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 08( జనం సాక్షి) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 7వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి మిట్ట మిది బాలరాజ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ వ్యాప్తంగా ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి కమలం గుర్తుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ డీకే అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులను భారీగా మంజూరు చేయించుకుని డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పన వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకువస్తానన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తానని, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. అభివృద్ధే తమ అజెండా అని, డివిజన్ అభివృద్ధి కోసం కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాలరాజ్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. 7వ డివిజన్‌లో బీజేపీకి అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



## ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి, మాజీ ఎంపీ



వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 8 జనంసాక్షి
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వనపర్తి పట్టణంలోని 7, 8, 17,18,19, 21, 23, 24, 25, 26, వార్డుల అభ్యర్థులు శ్రీకర్ గౌడ్ మణ్యేమ్మ, సుజాత, పుట్ట ఆంజనేయులు, గంధం మధన్, శంకరమ్మ, శిరిష, శ్రీనివాసులు, ఎం.బాలరాజు, మురళి సాగర్‌ల తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నిరంజన్ రెడ్డి వీధిలో ప్రచారం చేస్తుండడం తో పలువురు ఆత్మీయంగా పలకరిస్తూ మీ వెన్నంటే మేముంటామని ఆయనకు మద్దతు తెలిపారు. అడుగడుగునా ప్రజల నుండి అపూర్వ స్పందనబించింది.

**రావుల ఆత్మీయ పలకరింపుతో భావోద్వేగానికి గురైన పలువురు**

**పట్టణ ప్రముఖులతో రావుల మాట మంతి**

**బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టిన రావుల**

మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 6,12, 22,23, వార్డులలో పర్యటించి బి.ఆర్.ఎస్ అభ్యర్థులు ఏర్వ.అరుణ,కవితా నాయక్, శ్రీకర్ గౌడ్,అలేఖ్య, యధమ్మల తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు.ప్రజలు రావులకు అపూర్వస్వాగతం పలికి గత అనుభవాలను రావుల చేసిన అభివృద్ధిని, గుర్తుచేసుకున్నారు. మెట్టుపల్లి6వార్డులో పెద్ద మనుషులు రావుల చంద్రశేఖరరెడ్డి కి తమ గ్రామానికి చేసిన సేవలను గుర్తుచేసి భావోద్వేగానికి గురైనారు.రావుల చంద్ర శేఖరరెడ్డి ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. నిరంజన్ రెడ్డి,అభివృద్ధిని



ఆదరించాలని రావుల చంద్రశేఖరరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మా హయాములో మౌలిక వసతులు కల్పిస్తే శాశ్వత అభివృద్ధి పనులను నిరంజన్ రెడ్డి సాధించిపెట్టినారని మరోసారి బి.ఆర్.ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే నేను నిరంజన్ రెడ్డి కలసి అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అలివికాని,అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది మహిళలకు 2500,తులం బంగారం,ఆసరా పింఛన్లు 4000,రైతులకు రైతు భరోసా 15000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఎగ్గొటిందని విమర్శించారు. కె.సి.ఆర్ సుపరిపాలన నిరంజనుడి ప్రజాపాలన కావాలంటే బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.రావుల వెంట నందిమల్ల.అశోక్,పి.రమేష్ గౌడ్,ఎం.డి.గౌస్,ముద్దుసార్,బాలు నాయుడు,వేణు రెడ్డి తదితరులు ఉన్నారు.



## 22వ డివిజన్‌లో గులాబీ జోరు

**- బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతిభ నరేందర్ గౌడ్ ఇంటింటి ప్రచారం**
**- అభివృద్ధే అజెండా**



మహబూబ్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 08 (జనం సాక్షి) :
మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 22వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రతిభ నరేందర్ గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. డివిజన్ పరిధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలిసి పార్టీ సంక్షేమ--అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రచారంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ, డివిజన్‌ను మరింత ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి వర్గానికీ న్యాయం జరిగిందని, అదే స్ఫూర్తితో ప్రజల సేవలో కొనసాగుతానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిపిస్తే అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా పనిచేస్తానని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. ప్రచారంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గులాబీ జెండాలు ఎగురవేస్తూ నినాదాలు చేశారు. 22వ డివిజన్‌లో బీఆర్ఎస్‌కు అనుకూల వాతావరణం నెలకొన్నదని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# బీఆర్ఎస్ అభ్యర్థి గీతాంజలిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**- కానిస్టేబుల్ రమేష్‌ను సస్పెండ్ చేయడం రాజకీయ కక్షనే - బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు మీస పార్వతి**

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 08 : చేర్యాల పట్టణంలోని రెండవ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి కమలాపురం గీతాంజలిని అత్యధిక మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మీస పార్వతి అన్నారు. అభ్యర్థి భర్తను అకారణంగా సస్పెండ్ చేయడంతో ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 5 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ విద్యావంతురాలుగా 2వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కవలపురం గీతాంజలి సేవలను గుర్తించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి టికెట్ కేటాయించినట్లు తెలిపారు. ఆమెకు టికెట్ ఇవ్వడాన్ని ఓర్వలేని ప్రత్యర్థి పార్టీయైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆర్థిక బలంతో అనేకసార్లు పోటీలో నిలబడుద్దని భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. వెనక్కి తీసుకోకపోవడంతో ఏదో రకంగా దెబ్బతీయాలని దూరుద్దేశంతో కానిస్టేబుల్ రమేష్ కోసం ప్రచారం చేస్తున్నాడని తప్పుడు సమాచారం ఇచ్చి సస్పెన్షన్ వేయడం అత్యంత బాధాకరమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారా ప్రజల బలంతోగీతాంజలికి ప్రజలు నీరాజనం పలుకుతుంటే ఓర్వలేకనే దుర్బుద్ధితో కాంగ్రెస్ నాయకులు సస్పెండ్ చేయించారని ఆరోపించారు. సస్పెండ్ చేయించిన మాత్రాన ప్రజల గుండెల్లో గెలవలేరని, ప్రజలచేత తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ గీతాంజలికి ప్రజలు మద్దతు పలికి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.





# కబ్జాలు చేస్తే కఠిన చర్యలు

**- హైడ్రా ఇన్స్పెక్టర్ బాలగోపాల్**

అమీన్పూర్, ఫిబ్రవరి 8 (జనం సాక్షి) ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హైడ్రా ఇన్స్పెక్టర్ బాలగోపాల్ హెచ్చరించారు. ఆదివారం అమీన్పూర్ పట్టణంలోని చక్రపురి కాలనీలో పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేయాలని చూస్తున్నారని కాలనీవాసులు ఫిర్యాదు మేరకు కబ్జాన్ తొలగించి పార్కు చుట్టూ ఫెన్సింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరిధిలో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయాలని చూస్తే అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## ఉపాధి పనుల్లో అవకతవకలు

చిన్నశంకరంపేట ఫిబ్రవరి 8(జనం సాక్షి) : ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలో అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీ డి ఆర్పీ ఆదివారం మండలంలోని ఎస్. కొండాపూర్ లో తెలిపారు.గ్రామంలో సామాజిక తనిఖీ బృందం సర్పంచ్ మూడ వినోద అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఉపాధి పనుల్లో గ్రామంలో లేని వారు కూడా పనులు చేసినట్లు హాజరు వేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు ఉపాధి పనులు చేసినట్లు రికార్డ్ చేసి డబ్బులు డ్రా చేసినట్లు సామాజిక తనిఖీ బృందం డిఆర్పీ వెల్లడించారు.

## వరిగుంతంలో యశోద హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం



మెదక్, ఫిబ్రవరి 8 (జనం సాక్షి): కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ఆదివారం యశోద హాస్పిటల్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, జనరల్ మెడిసిన్ కార్డియో ఆర్తో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుట్లగళ్ల యోహాన్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, ఆది లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఉద్యమనేత వడ్డీ ఆనందీశ్వర్

**కండువా కప్పి స్వాగతం పలికిన మాజీ మంత్రి హరీష్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 08, (జనం సాక్షి) : గత దశాబ్ద కాలానికి పైగా ప్రజా సమస్యలు, విద్యార్థునులు, ప్రయా ణికులు, తదితర సమస్యల పరిష్కారానికై తరచుగా.. అవిశ్రాంతంగా పోరాడుతున్న ఉద్యమనేత వడ్డీ ఆనందీశ్వర్ విపక్ష బీఆర్ఎస్ పార్టీలో చేరారు. న్యాల్ కల్ మండలం, వడ్డీ గ్రామానికి చెందిన యువనేత ఆనందీశ్వర్ ఆదివారం మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సమక్షంలో చేరారు. జహీరాబాద్ పట్టణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణానికి వచ్చిన మాజీ మంత్రి ఓ రెస్టారెంట్ లో జరిగిన ముఖ్య నేతల సమావేశానికి హాజరయ్యారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల జయాపజయాలపై సమీక్షించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, విశ్వహిందూ పరిషత్, వివిధ స్వచ్ఛంద సంస్థల్లో సేవలందించిన ఆనందీశ్వర్ ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా ఎంపిగా పోటీ చేశారు. కేసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగడంతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, కేసీఆర్ పాలనలోనే రైతులు, బడుగు బలహీన వర్గాలు, యువత, మహిళలు, ఉద్యోగులు, కుల, మతాల కతీతంగా సంక్షేమ పథకాలు అమలు జరిగాయని, కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు, పార్టీ అభ్యున్నతికి కృషి చేయనున్నట్లు ఆనందీశ్వర్ స్పష్టం చేశారు. ఆనందీశ్వర్‌తో పాటు పలువురు పార్టీలో చేరారు.



# నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలి

**- గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్**



గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 08 (జనం సాక్షి) : జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల ఆనంద నిలయం వసతి గృహంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎంతో అభివృద్ధి చెందుతుందని అందుకు అనుగుణంగా విద్యార్థి దశ నుంచే కొత్త విషయాలను కనిపెట్టేందుకు విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ఎస్సి సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఇక్కడ తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ప్రదర్శన గురించి విద్యార్థులు క్షుణ్ణంగా కలెక్టర్ కు వివరించారు. విద్యార్థుల ప్రదర్శనలను తిలకించిన కలెక్టర్ వారిని ప్రశంసించారు. అనంతరం పలువురు విద్యార్థులు తమ యోగాసనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,వార్డెన్లు,తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో విద్యార్థుల విజయం




పాపన్నపేట, ఫిబ్రవరి 8 (జనంసాక్షి) : రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్షలో పాపన్నపేట శ్రీ విద్య స్కూల్ విద్యార్థి టి.హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించారు. వివిధ జిల్లాలకు చెందిన సుమారు 580 పాఠశాల నుండి 806 మంది విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొన్నారు. శ్రీ విద్య పాఠశాల నుండి ఐదు కేటగిరీలలో విద్యార్థులు పాల్గొని పరీక్షలు వ్రాయగా స్టార్ జూనియర్ లెవెల్ వన్‌లో హేమన్ ద్వితీయ ర్యాంక్ సాధించి జాతీయ స్థాయికి ఎంపి కయ్యాడు. హార్దిక్ రామ్ నాల్గవ స్థానం సాధించారు. స్టార్ జూనియర్ మూడవ విభాగంలో ఆర్.రోహిత్ జీనియస్ బహుమతి సాధించారు. జూనియర్ క్యాటగిరి వన్ లో ఆర్.శ్రీజ తృతీయ ర్యాంక్ సాధించిగా జూనియర్ కేటగిరి లెవెల్ టు లో షీజా తనహి తృతీయ ర్యాంక్ సాధించారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నీటాలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయురాలు దుర్గా,ప్రియాంక, స్రవంతి, వనజ,పల్లవి, వసుంధర,నిర్మల,అపూర్వ,కృష్ణవేణిలు అభినందించారు.

# అక్రిడిటేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ హైమావతి**

సిద్దిపేట బ్యూరో(జనంసాక్షి) : జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు.అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఓరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ హ ఐపిఆర్. తెలంగాణ. గో. ఇన్ ద్వారా ఈనెల 9వ తేదీ నుండి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్నివినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.